Eenadu Dt 02/06/15

ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు వెలుగుల అలంకరణ



Sakshi                                        Dt 02/06/15




దిల్‌సుఖ్‌నగర్‌లో మెట్రో పిల్లర్‌లకు 'అవతరణ' ఫ్లెక్సీలు

# ఆవిర్భావ వేడుకల్లో మెట్రో తళుకులు



సికింద్రాబాద్‌లో మెట్రోలైన్‌కు విద్యుత్ వెలుగులు

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాలు పంచుకునేందుకు హైదరాబాద్ మెట్రో రైలు ఘనంగా ఏర్పాట్లు చేసింది. తెలంగాణ ఉద్యమ ఘట్టాలు, మహోన్నత వ్యక్తులు, సంస్కృతీ సంప్రదాయాలు, రుచులను తెలియజేసే వెయ్యి భారీ ఫ్లెక్సీ కటౌట్‌లను, విద్యుత్ లైట్లను హెచ్‌ఎంఆర్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మెట్రో పిల్లర్లకు అమర్చారు. 'బంగారు తెలంగాణ' సాధించాలన్న సీఎం కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని హెచ్ ఎంఆర్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. అంతేగాక గాక హైదరాబాద్‌ను ఎకో ఫ్రెండ్లీ గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కీలక పాత్ర పోషిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ కోసం అమరులైన వారిని స్మరించుకోవడానికి హెచ్‌ఎంఆర్ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో 'తెలంగాణ అమరవీరుల నివాళి' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన చెప్పారు.